
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

## సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 52 | 25-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar

### సరిహద్దుల నిర్ధారణకు ఒకే చెప్పిన తాయిలాండ్-కంబోడియా

తాయిలాండ్-కంబోడియా దేశాల మధ్య గతకొద్ది సంవత్సరాలుగా సరిహద్దుల వివాదం కొనసాగుతుంది.



తాయిలాండ్-కంబోడియా దేశాల మధ్య గతకొద్ది సంవత్సరాలుగా సరిహద్దుల వివాదం కొనసాగుతుంది. ఇటీవల ఇరు దేశాల సైన్యం ఇదే వ్యవహారంలో మిగతా 2లో

### మనుషులకు ఉద్యోగాలుండవ్

భవిష్యత్తులో ఉద్యోగాలన్నీ మాయమైపోతాయని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



భవిష్యత్తులో ఉద్యోగాలన్నీ మాయమైపోతాయని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే టీసీఎస్, యాక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు ఏఐని మిగతా 2లో

### పుతిన్‌తో చర్చలు బాగుంటాయి... కానీ, ఫలితం మాత్రం ఉండదు

రష్యాకు చెందిన రెండు అతిపెద్ద ఆయిల్ కంపెనీలపై అమెరికా కొత్త ఆంక్షలు

శాంతి చర్చల్లో పురోగతి లేకపోవడమే ప్రధాన కారణం



ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు శాంతి చర్చల విషయంలో ముందుకురాని రష్యాపై అమెరికా తన వైఖరిని కఠినతరం చేసింది. రష్యా ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన రెండు అతిపెద్ద చమురు కంపెనీలపై కొత్త ఆంక్షలను విధిస్తున్నట్లు మిగతా 2లో

### పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు.



- విశాఖపట్నానికి డాటా సెంటర్ రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు.
- గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు.
- ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

విశాఖపట్నానికి డాటా సెంటర్ రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో మిగతా 2లో

### ఫార్మసీ.. పారామెడికల్ కోర్సుల్లో ఏపీకి

# సహకరించండి

ఫార్మసీ.. పారా మెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికలను రూపొందించేందుకు సహకరించాలని టస్మానియా యూనివర్సిటీని ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు.

యూనివర్సిటీని సందర్శించిన మంత్రి యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నటాలీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మకాలజీ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ తదితరులతో సమావేశమయ్యారు.

ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఏపీలో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికలను రూపొందించేందుకు సహకారం అందించాలన్నారు.

ఆయా కోర్సులకు సంబంధించిన శిక్షణలో డిజిటల్ హెల్త్ టూల్స్ (ఏఐ, టెలిమెడిసిన్) అనుసంధానించాలన్నారు.

ఏపీలో క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కు సహకరించాలని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ విశ్వవిద్యాలయం పరిశోధకులను కోరారు.

తన ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్ క్వాంటమ్ పరిశోధనలు, ఉపాధ్యాయ శిక్షణపై వర్సిటీ ఉన్నతస్థాయి బృందంతో చర్చించారు.

- క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కు సహకరించండి
- ఏపీ విద్యార్థుల ప్లేస్ మెంట్ కోసం స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్
- ప్లేస్ మెంట్ కోసం స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ లను నిర్వహించాలి
- జర్మన్ భాష ఆధారిత నర్సింగ్ ప్రొగ్రాం లాంటి స్కిల్ ప్రొగ్రాం నిర్వహించాలి
- అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలి




ఫార్మసీ.. పారా మెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికలను రూపొందించేందుకు సహకరించాలని టస్మానియా యూనివర్సిటీని ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు.యూనివర్సిటీని సందర్శించిన మిగతా 2లో

### పోలీసు విచారణకు హాజరైన టీటీడీ మాజీ చైర్మన్ భూమన



- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ శాలలో గోవుల మరణంపై కొద్ది నెలల క్రితం పలు ఆరోపణలు చేశారు.
- ఈ విషయమై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఎస్వీ యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఆధ్వర్యంలోని మిగతా 2లో

### మేము 11 ఇస్తే.. మీరు

# నాలుగైనా ఇవ్వలేరా?

#### వాళ్లంతా చంద్రబాబు మనుషులే

చంద్రబాబుకు హైదరాబాద్‌తో సంబంధమే లేదు.. కేసీఆర్‌తోనే అభివృద్ధి

నకిలీ మద్యం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై తాజాగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించారు.

నకిలీ మద్యం వెనుక ఉన్న వాళ్లంతా సీఎం చంద్రబాబు మనుషులేనని వ్యాఖ్యానించారు.



నకిలీ మద్యం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై మిగతా 2లో

### మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం



బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది జిల్లా మత్స్యకారుల ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది మిగతా 2లో

### నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా

# డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభించండి

#### పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు.

వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని అన్నారు.



ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని ఉప ముఖమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. మిగతా 2లో

### సిట్టింగ్ స్థానాన్ని మళ్లీ గెలవాలని పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం



- మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో గులాబీ పార్టీ కీలక నేతలు ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో సమావేశం అయ్యారు.
- ఈ భేటీలో పలు కీలక అంశాలపై గులాబీ బాస్ కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితారెడ్డి, మహమూద్ అలీ, జగదీశ్వర్ రెడ్డి చర్చిస్తున్నారు. మిగతా 2లో

### ఖాకీ బుక్కు కాకి ఎత్తుకెళ్లిందా.. కమిషన్ల కోసం

# మంత్రుల కొట్లాట

అధికారులకు కేటీఆర్ హెచ్చరిక..

రాష్ట్రంలో మంత్రుల మధ్య విబేధాలతో ఐఏఎస్ ఆఫీసర్లు పరేషాన్ అవుతూ నలిగిపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

అధికారులను వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వాలకు మొదటి నుంచి ఉన్న అలవాటేనని కామెంట్ చేశారు.

మంత్రి జూపల్లి వేధింపుల వల్లే ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారని ఆరోపించారు.

మంత్రుల విభేదాలతో ప్రభుత్వంలో భాగస్వాములైన ఐఏఎస్‌లు పరేషాన్ అవుతున్నారని..

నలిగిపోతున్నారని ఫైర్ అయ్యారు.

తమకు ఏ బుక్కు లేదని.. కేవలం ఖాకీ బుక్కు మాత్రమే ఉందని చెప్పిన డీజీపీ శివధర్‌రెడ్డి పత్తా లేడన్నారు.

గన్నులు పెట్టి బెదిరించినా గమ్మునుంటారా.. ఖాకీ బుక్కు కాకి ఎత్తుకెళ్లిందా అని సెటైర్లు వేశారు.

- రాష్ట్రంలో పోలీసులు ఏం పీకుతున్నారు..?
- అల్టిమేట్‌గా బెదిరింపులు వాస్తవం కాదా..
- ఐఏఎస్, ఐపీఎస్ లకు బెదిరింపులు..

రాష్ట్రంలో మంత్రుల మధ్య విబేధాలతో ఐఏఎస్ ఆఫీసర్లు పరేషాన్ అవుతూ నలిగిపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ. మిగతా 2లో




### అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు



- అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు.
- మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మొయినాబాద్, చిలుకూరు, హిమాయత్ నగర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు.

అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. మిగతా 2లో

## సరిహద్దుల నిర్ధారణకు ఒకే చెప్పిన తాయిలాండ్-కంబోడియా

ఒకరిపై మరొకరు దాడులు కూడా చేసుకున్నారు.అయితే తాజాగా తాయిలాండ్-కంబోడియా దేశాలు.. సరిహద్దుల నిర్ధారణకు అంగీకరించాయి. జాయింట్ బౌండరీ కమిటీ ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. చర్చల్లో భాగంగా తాత్కాలిక సరిహద్దు గుర్తులు ఏర్పాటు చేయడం, పాత ఫ్రెంచ్ యుగం నాటి బౌండరీ పిలర్స్‌ను తిరిగి స్థాపించడం, అలాగే సరిహద్దు ప్రాంతాల్లో ఆధునిక సాంకేతికతలతో సర్వేలు నిర్వహించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా లైడార్ వంటి ఆధునిక మ్యాపింగ్ పద్ధతులను వినియోగించేందుకు సిద్ధం అయ్యారు.ఈ చర్యల ద్వారా రెండు దేశాల మధ్య గతంలో చోటుచేసుకున్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ ఒప్పందం తాత్కాలిక స్వరూపంలోనే ఉందని అధికారులు వెల్లడించారు. భూస్వాధీనం, స్థానిక ప్రజల జీవనోపాధి, భద్రత వంటి అంశాలపై ఇంకా కొన్ని సవాళ్లు ఉన్నట్లు తెలుస్తుంది. 2026 జనవరిలో కంబోడియాలోని సీయం రీప్‌లో మరో సమావేశం జరగనుంది.

## మనుషులకు ఉద్యోగాలుండవ్

ఉపయోగించుకుంటూ భారీగా ఉద్యోగులను తొలగించేసిన సంగతి తెలిసిందే.తాజాగా అమెజాన్ కూడా ఇదే ప్రకటన చేసింది. 2027 నాటికి కనీసం 1.6 లక్షల ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలిపింది. ఈ స్థానాలను ఏఐ, రోబోట్స్‌తో నింపనున్నారట.దీనిపై స్పందించిన ఎలాన్ మస్క్.. 'అన్ని ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసేస్తుంది. భవిష్యత్తులో పని చేయడం అనేది ఆప్షనల్‌గా మారుతుంది. అంటే సొంతంగా కూరగాయలు పండించుకోవాలా? లేదంటే మార్కెట్లో కొనాలా? అనే ఆప్షన్‌లా అన్నమాట' అని మస్క్ పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో ఏఐ ఎదుగుదలతో ప్రపంచం మారిపోతుందని, ప్రజలంతా అధిక ఆదాయ వర్గంగా మారతారని చెప్పారు. సొంతంగా పూర్తి ఏఐ టెక్నాలజీతో 'మాక్రోహార్డ్' అనే సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టిన మస్క్ ఇలాంటి కామెంట్స్ చేయడంతో.. అందరిలో టెన్షన్ పెరిగిపోతోంది.ఇండస్ట్రీ అభివృద్ధిలో అందరి కన్నా ముందుండే మస్క్ ఇలా అన్నాడంటే.. నిజంగా ఉద్యోగాలన్నీ పోతాయేమో అని ఆందోళన చెందుతున్నారు. గతంలో కూడా మస్క్ ఇలాంటి కామెంట్స్ చేశారు.

## పుతిన్‌తో చర్చలు బాగుంటాయి... కానీ, ఫలితం మాత్రం ఉండదు

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి పెంచి, ఆయన్ను చర్చల వేదికపైకి తీసుకురావడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేసింది.ఈ ప్రకటన వెలువడటానికి ఒక రోజు ముందే, పుతిన్‌తో బుడాపెస్ట్‌లో జరగాల్సిన సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. "పుతిన్‌తో మాట్లాడిన ప్రతిసారీ చర్చలు బాగానే సాగుతాయి, కానీ అవి ఎక్కడికీ దారితీయడం లేదు" అని ట్రంప్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటివరకు సంయమనం పాటిస్తూ వచ్చిన ట్రంప్ సర్కార్, ఒక్కసారిగా ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం ఆయన విదేశాంగ విధానంలో వచ్చిన పెద్ద మార్పుగా నిపుణులు విశ్లేషిస్తున్నారు.అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ, "ఈ అర్థంలేని యుద్ధాన్ని ముగించడానికి పుతిన్ నిరాకరిస్తున్నందువల్లే ఈ ఆంక్షలు అవసరమయ్యాయి" అని తెలిపారు. రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్, లుకాయిల్ అనే ఈ రెండు కంపెనీలు రష్యా యుద్ధ యంత్రాంగానికి నిధులు సమకూరుస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ రెండు కంపెనీలు రోజుకు 3.1 మిలియన్ బ్యారెళ్ల చమురును ఎగుమతి చేస్తాయి.అమెరికా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ స్వాగతించారు.

## పోలీసు విచారణకు హాజరైన టీటీడీ మాజీ చైర్మన్ భూమన

శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ శాలలో గోవుల మరణంపై కొద్ది నెలల క్రితం పలు ఆరోపణలు చేశారు.ఈ విషయమై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఎస్వీ యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ మేరకు విచారణకు హాజరు కావాలని భూమన కరుణాకర్ కు నోటీసులను జారీ చేశారు. ఆయన చేసిన ఆరోపణలకు ఆధారాలను చూపాలని కోరారు. ఈ నేపథ్యంలో భూమన కరుణాకర్ పోలీసు విచారణకు హాజరయ్యారు.

## పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు.

ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ డాటా సెంటర్ కారణంగా.. ఏపీకి పలు ఏఐ, ఐటీ ఆధారిత పరిశ్రమలు రావడం ఖాయమని ఉద్ఘాటించారు రఘురామ.విశాఖపట్నంలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డేటా సెంటర్‌తో మంచి జరుగకపోతే అంత గొంతు ఎందుకు చించుకుంటారు..? అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలల అంశంపై మంత్రి సత్యకుమార్ చాలా క్లారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదని.. 30 సంవత్సరాల తర్వాత ఇవి ప్రభుత్వపరం అవుతాయని స్పష్టం చేశారు రఘురామ.జగన్ హయాంలో నిర్ణయించిన డొనేషన్ల సీట్ల సంఖ్య కంటే తక్కువగానే డొనేషన్ల సీట్ల సంఖ్య ఉండే విధంగా మెడికల్ కాలేజీల పీపీపీ మోడ్‌ని కూటమి ప్రభుత్వం రూపొందించిందని నొక్కిచెప్పారు. మెడికల్ కాలేజీలపై వైసీపీ కోటి సంతకాలు చేసుకుంటారా..? లేదా ఐదు కోట్ల సంతకాలు చేసుకుంటారో వారి విచక్షణకే వదిలేస్తున్నామని విమర్శించారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి మరో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తోందని ఉద్ఘాటించారు.

## సిట్టింగ్ స్థానాన్ని మళ్లీ గెలవాలని పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో గులాబీ పార్టీ కీలక నేతలు ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై గులాబీ బాస్ కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితారెడ్డి, మహమూద్ అలీ, జగదీశ్వర్ రెడ్డి చర్చిస్తున్నారు.ఈ సమావేశంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజ్ శ్రావణ్, రసమయి బాలకిషన్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, పద్మ దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై బీఆర్ఎస్ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. అయితే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికని కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సిట్టింగ్ స్థానాన్ని తామే మళ్లీ గెలవాలని పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం చేశారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కేటీఆర్, హరీశ్‌రావులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మొయినాబాద్, చిలుకూరు, హిమాయత్ నగర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుపేదల కోసం అందరికీ సొంతింటిని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని ఆయన తెలిపారు. మొదటి విడతలో చిలుకూరు గ్రామంలో 32 ఇందిరమ్మ ఇండ్ల మంజూరయ్యాయని, అందులో 30 ఇండ్లు పూర్తయ్యాయని తెలిపారు.ఇప్పుడు 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వాటికి ముగ్గు పోసి శంకుస్థాపన చేయడం జరిగిందని త్వరలో వాటిని కూడా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని ప్రతి ఒక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని తెలిపారు. ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే సంకల్పంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ముత్యాల పుష్పమ్మ, ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్, పల్లగొల్ల అశోక్ యాదవ్, ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజు గౌడ్, యాదయ్య, కుమ్మరి శంకర్, సదానందం గౌడ్, బైకని మల్లేష్ యాదవ్, యాదగిరి చారి, రమేష్ ముదిరాజ్, మున్సిపల్ అధికారులు సంధ్యారాణి, లబ్ధిదారులు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీ అలర్ట్.. పిడుగులతో కూడిన భారీ వర్షాలు..

రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి వంగలపూడి అనిత అధికారులకు సూచించారు.పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీలను క్లియర్ చేసి, వర్షపు నీరు ఎప్పటికప్పుడు పోయేలా చూడాలన్నారు. ఇరిగేషన్ అధికారులు కట్టల వెంబడి ఇసుక బ్యాగ్స్ వంటి సాంకేతిక సాధనాలను అందుబాటులో ఉంచి అత్యవసర పరిస్థితులలో ఉపయోగించుకోవాలని సూచించారు.వచ్చే వారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున యంత్రాంగం అలెర్ట్‌గా ఉండాలని చెప్పారు. పిడుగులతో కూడిన వర్షాల సమయంలో రైతులు పంట పొలాల్లో ఉండవద్దని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ సూచనలను పాటించాలని హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు.

## ఫార్మసీ.. పారామెడికల్ కోర్సుల్లో ఏపీకి సహకరించండి

మంత్రి యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నటాలీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మకాలజీ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ తదితరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఏపీలో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికలను రూపొందించేందుకు సహకారం అందించాలన్నారు. ఆయా కోర్సులకు సంబంధించిన శిక్షణలో డిజిటల్ హెల్త్ టూల్స్ (ఏఐ, టెలిమెడిసిన్) అనుసంధానించాలన్నారు. ఏపీలోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీ ఫార్మా/ హెల్త్ కే నెట్ వర్క్ ను అందించి పరిశ్రమ భాగస్వామ్యాలకు సహకరించాలని విన్నవించారు. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, తాగునీటి సరఫరాపై ఏపీలోని గిరిజన ప్రాంతాలతో పాటు టాస్మానియా మారుమూల కమ్యూనిటీలపై దృష్టిసారిస్తూ ఉమ్మడి పరిశోధనలు నిర్వహించడానికి స్వాగతం పలికారు. రాష్ట్రంలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థుల కోసం స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఆస్ట్రేలియాలో ఏపీ విద్యార్థులు ఉద్యోగాలు పొందడానికి కావాల్సిన జర్మన్ భాష ఆధారిత నర్సింగ్ ప్రోగ్రాం లాంటి స్కిల్ ప్రోగ్రాం నిర్వహించాలన్నారు. ఆస్ట్రేలియా అర్హతలకు అనుగుణంగా ఏపీ ఫార్మసీ విద్యార్థులకు బెంచ్ మార్క్ స్కిల్ సర్టిఫికేషన్ అందించాలని సహకారాన్ని కోరారు.ఏపీలో క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కు సహకరించాలని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ విశ్వవిద్యాలయం పరిశోధకులను కోరారు.తన ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్ క్వాంటమ్ పరిశోధనలు, ఉపాధ్యాయ శిక్షణపై వర్సిటీ ఉన్నతస్థాయి బృందంతో చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి ఆధునిక సాంకేతికతలపై నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడానికి ఏపీ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఏపీలో రెన్యువబుల్ ఎనర్జీ, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో సంయుక్త పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేసి రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భాగస్వామ్యం వహించాలన్నారు.పంట దిగుబడులు, వాటర్ మేనేజ్ మెంట్, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడంపై ఏపీలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పరస్పర సహకారంతో పరిశోధనలు నిర్వహించాలన్నారు. స్థానిక సంస్థలను భాగస్వాములుగా చేసి డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్, టెలీ మెడిసిన్ ద్వారా ఆరోగ్య సేవలను మెరుగుపర్చేందుకు సహకారం అందించాలన్నారు. స్మార్ట్ సిటీ ప్లానింగ్, వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక శక్తి రంగాల్లో నైపుణ్యాలను పంచి ఆంధ్రప్రదేశ్ పట్టణ అభివృద్ధి లక్ష్యాల సాధనకు మద్దతుగా నిలవాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్మా జాన్సన్ మాట్లాడుతూ మంత్రి లోకేష్ కోరిన విధంగా సహకారం అందించడానికి సుముఖతను వ్యక్తం చేశారు. మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం భారత్ లోని న్యూ ఢిల్లీలో మెల్‌బోర్న్ గ్లోబల్ సెంటర్ భాగస్వామ్యం, పరిశోధన, అనుసంధాన కార్యక్రమాలకు వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తోందన్నారు.హిమాచల్ ప్రదేశ్ లోని శూలిని విశ్వవిద్యాలయం, భారత వ్యవసాయ పరిశోధనా మండలి తో సహా ఐదుకు పైగా భారతీయ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు. భారతీయ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ భాగస్వాములను అనుసంధానిస్తూ విద్య, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో బోధనా క్యాంపస్ లేకుండా స్థానిక భాగస్వామ్యాల ద్వారా ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్, డ్యూయల్ డిగ్రీలు, సంయుక్త పరిశోధన కార్యక్రమాలను అందిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఎమ్మా జాన్సన్ తెలిపారుఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియాను సందర్శించారు. డిప్యూటీ వైస్ ఛాన్సలర్ సహా వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వారి ముందు పలు ప్రతిపాదనలను ఉంచారు. రాష్ట్రంలో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల్లో పాఠ్య ప్రణాళికల అభివృద్ధికి సహకారించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కోర్సులకు సంబంధించిన శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెలిమెడిసిన్ డిజిటల్ హెల్త్ టూల్స్ తో అనుసంధానించాలని కోరారు.టాస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో అడుగు పెట్టిన నారా లోకేష్ కు యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, స్కూల్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మకాలజీ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టాస్మానియా విశ్వవిద్యాలయ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నటాలి బ్రౌన్ మాట్లాడారు. తమ యూనివర్సిటీకి టాస్మానియా, హోబర్ట్, లాన్సెస్టన్, సిడ్నీలలో క్యాంపస్ లు ఉన్నాయని తెలిపారు.

## ఖాకీ బుక్కు కాకి ఎత్తుకెళ్లిందా.. కమిషన్ల కోసం మంత్రుల కొట్లాట

అధికారులను వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వాలకు మొదటి నుంచి ఉన్న అలవాటేనని కామెంట్ చేశారు. మంత్రి జూపల్లి వేధింపుల వల్లే ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారని ఆరోపించారు. మంత్రుల విభేదాలతో ప్రభుత్వంలో భాగస్వాములైన ఐఏఎస్‌లు పరేషాన్ అవుతున్నారని.. నలిగిపోతున్నారని ఫైర్ అయ్యారు. ఈ విషయంలో మిగిలిన అధికారులు కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మంత్రుల ఒత్తిడికి తలొగ్గి అధికారులు తప్పులు చేస్తే.. తర్వాత భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుదని అన్నారు. తాజాగా అవినీతికి పాల్పడిన ఒక ఓఎస్డీని స్వయంగా మంత్రి కొండా సురేఖ తన కారులో తీసుకెళ్లి ఇంటికి అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసుల నుంచి రక్షించారని ఆరోపించారు. సెటిల్‌మెంట్లు చేయమని సీఎం రేవంత్ రెడ్డే తుపాకీ ఇచ్చాడంటూ మంత్రి కుమార్తె చెబుతోందని.. ఇంత కంటే సాక్ష్యం ఇంకేం కావాలన్నారు. ఈ విషయంలో సీఎం వర్గీయులు, మంత్రి వర్గీయులు పరస్పర ఆరోపణలు చేసుకున్నా.. అల్టిమేట్‌గా బెదిరింపులు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇక సీఎం రేవంత్‌రెడ్డి నివాసం పూర్తిగా సెటిల్‌మెంట్లకు అడ్డగా మారిందని ధ్వజమెత్తారు. నీకింత.. నాకింత అనే సెటిల్‌మెంట్లు తప్ప.. రాష్ట్రంలో పాలన లేదని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ జాయింట్ వెంచర్ గవర్నమెంట్ తెలంగాణలో నడుస్తుందని అన్నారు. ఓపెన్‌గా ఇంత అరాచకాలు జరుగుతుంటే బండి సంజయ్, అమిత్ షా ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ఐఏఎస్ అధికారులు రాజీనామా చేస్తుంటే, పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెడుతుంటే బీజేపీకి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి సీబీఐ లాంటి సంస్థలు ఎందుకు రావడం లేదని కేటీఆర్ అన్నారు.తమకు ఏ బుక్కు లేదని.. కేవలం ఖాకీ బుక్కు మాత్రమే ఉందని చెప్పిన డీజీపీ శివధర్‌రెడ్డి పత్తా లేడన్నారు. గన్నులు పెట్టి బెదిరించినా గమ్మునుంటారా.. ఖాకీ బుక్కు కాకి ఎత్తుకెళ్లిందా అని సెటైర్లు వేశారు. రాష్ట్రంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ అధ్వాన పాలనపై సోషల్ మీడియాలో బీఆర్ఎస్ కార్యకర్తలు పోస్టులను రీ ట్వీట్ చేస్తే 20 రోజులు జైల్లో పెట్టారని.. సీఎం, మంత్రులు పారిశ్రామికవేత్తపై తుపాకీతో బెదిరింపులకు దిగిన వారిపై చర్యలు తీసుకోకుండా పోలీసులు ఏం పీకుతున్నారని ప్రశ్నించారు. డీజీపీ శివధర్‌రెడ్డికి నిజాయితీ గల అధికారిగా పేరుందని.. ఈ విషయంలో ఆయన మంత్రి సురేఖ కూతురు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన సిన్సియారిటీని రుజువు చేసుకోవాలని సవాల్ విసిరారు. మంచిరేవుల భూముల కోసం గన్ను పెట్టి బెదిరిస్తున్నారని మంత్రి కూతురు స్వయంగా చెప్పిందని.. మంత్రులు ఎక్కడ సంతకం పెట్టారో సొంత కుటుంబ సభ్యులకు కూడా తెలవకూడదు అన్న నియమాలు ఉన్నాయన్నారు. ఇవన్నీ మంత్రి బిడ్డకు తెల్వడం, జపాన్‌లో ఉన్న సీఎం ఫైలు వెనక్కి తెప్పించుకోవడం అంతా అరాచకంగా మారిందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రౌడీలు, గుండాలను పెట్టుకుని ఊరేగింపులు చేస్తున్నారని.. రాష్ట్రంలో సర్కారు నడుస్తుందా.. లేక సర్కస్ నడుస్తుందా అని కేటీఆర్ ప్రశ్నించారు.తెలంగాణలో కమీషన్ల కోసం మంత్రులు కొట్లాడుకుంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అగ్రికల్చర్ పోయి..గన్ కల్చర్ వచ్చిందని విమర్శలు గుప్పించారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలనలో అరాచకం నడుస్తోందని.. కాంగ్రెస్ తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బెదిరిస్తున్నారని.. అవినీతి విలయతాండవం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి నివాసం సెటిల్‌మెంట్‌లకు అడ్డాగా మారిందని ఆయన ధ్వజమెత్తారు.కాంగ్రెస్ నేతలు ఏకంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బెదిరిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అవినీతికి పాల్పడిన ఒక ఓఎస్డీని అరెస్ట్ చేయడానికి పోలీసులు వస్తే.. స్వయంగా మంత్రి కొండా సురేఖ తన కారులో తీసుకెళ్లి పోలీసుల నుంచి ఆ అధికారిని రక్షించారని కేటీఆర్ ఆరోపించారు.సెటిల్‌మెంట్లు చేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే తుపాకీ ఇచ్చాడంటూ ఏకంగా మంత్రి కుమార్తె చెబుతోందని.. దీనికి మించి సాక్ష్యం ఇంకేం కావాలని కేటీఆర్ ప్రశ్నించారు. 'నీకింత.. నాకింత' అనే సెటిల్‌మెంట్లు తప్ప రాష్ట్రంలో పాలన లేదని దుయ్యబట్టారు. సీఎం వర్గీయులు, మంత్రి వర్గీయులు పరస్పరం ఆరోపణలు చేసుకున్నా.. అంతిమంగా అధికారుల బెదిరింపులు వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు.మంత్రుల ఒత్తిడికి తలొగ్గి అధికారులు తప్పులు చేస్తే, భవిష్యత్తులో వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. ఈ విషయంలో ఐఏఎస్ అధికారులు రాజీనామా చేస్తుండటం, పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి బెదిరించడం వంటి సంఘటనలను ఆయన ఉదహరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అరాచకాలను నియంత్రించకపోవడంపై కేటీఆర్ పోలీసుల పాత్రను తీవ్రంగా ప్రశ్నించారు. తమకు ఏ బుక్కు లేదని, కేవలం ఖాకీ బుక్కు మాత్రమే ఉందని గతంలో చెప్పిన డీజీపీ శివధర్‌రెడ్డి ఇప్పుడు ఎక్కడ పత్తా లేరని, "ఖాకీ బుక్కు కాకి ఎత్తుకెళ్లిందా?" అని కేటీఆర్ సెటైర్ వేశారు.కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెడితే 20 రోజులు జైల్లో పెట్టిన పోలీసులు.. సీఎం, మంత్రులు, పారిశ్రామికవేత్తలపై తుపాకీతో బెదిరింపులకు దిగిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. "పోలీసులు ఏం పీకుతున్నారు?" అని తీవ్ర పదజాలంతో ప్రశ్నించారు. డీజీపీ శివధర్‌రెడ్డికి మంచి అధికారిగా పేరుందని, ఈ విషయంలో మంత్రి సురేఖ కూతురు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

## మేము 11 ఇస్తే.. మీరు నాలుగైనా ఇవ్వలేరా?

తాజాగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించారు.నకిలీ మద్యం వెనుక ఉన్న వాళ్లంతా సీఎం చంద్రబాబు మనుషులేనని వ్యాఖ్యానించారు. నిందితుడు జనార్ధన్ రావు తో అబద్దాలు చెప్పించారని ఆరోపించారు. తప్పు చేసి ఆ నెపాన్ని అవతలి వాళ్లపై నెట్టడం చంద్రబాబుకు అలవాటేనని వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు.కాగా నకిలీ మద్యం కేసులో ఏ1 నిందితుడు జనార్ధన్ రావు అరెస్టైన విషయం తెలిసిందే. అయితే కేసు విచారణలో జనార్ధన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. మరో నిందితుడు జయచంద్రారెడ్డి, తన మధ్య ఉన్న సంబంధాలను పూసగుచ్చినట్లు తెలిపారు. జయచంద్రారెడ్డి, తాను మద్యం వ్యాపారులమని చెప్పారు. జగన్ ప్రభుత్వ హయాంలోనే నకలీ మద్యం నడిచిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ మద్యం వ్యాపారం మూసివేశామని తెలిపారు. కానీ మాజీ మంత్రి జోగి రమేశ్ ఫోన్ చేసి మళ్లీ ప్రారంభించమని చెబితే ములకచెరువులో నకిలీ మద్యం తయారు చేశామని చెప్పారు. అంతేకాదు నకిలీ మద్యం తయారీపై కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ఎన్నికలకు ముందే కుట్ర చేశారని జనార్ధన్ రావు తెలిపారు. దీంతో ఈ వ్యాఖ్యలను జోగి రమేశ్ ఖండించారు. జయచంద్రారెడ్డి ఎవరో తనకు తెలియదన్నారు. కూటమి ప్రభుత్వమే నెపాన్ని తమపై నెడుతోందని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఇదే వ్యాఖ్యలు జగన్ కూడా చేశారు. ప్రస్తుతం నకిలీ మద్యం కేసులో రోజుకో సంచలనం వెలుగులోకి వస్తుంది. చూడాలి మరి చివరికి ఏం జరుగుతుందో.తమ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చామని, కూటమి ప్రభుత్వంలో 4 డీఏలు పెండింగ్ లో ఉన్నాయని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపైనా వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. తాడేపల్లి వైసీపీ క్యాంపు ఆఫీసు లో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతోందని, ఉద్యోగుల సమస్యలను మాత్రం పెండింగ్ లోనే పెట్టిందని విమర్శించారు. ఉద్యోగులు రోడ్డెక్కి ఆందోళనలు చేపడితే కంటి తుడుపుగా ఓ డీఏ విడుదల చేస్తున్నట్లు ప్రకటించారని ఎద్దేవా చేశారు. ఏం పండ చేసుకోవాలని ఉద్యోగులు ప్రశ్నిస్తే అప్పుడు జీవోను సవరించారని గుర్తు చేశారు. 4 పోలీసుల సరెండర్ లీవ్స్ పెడ్డింగులోనే ఉన్నాయన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలకు ఉద్యోగులు మోసపోయారని వైఎస్ జగన్ ఆరోపించారు.వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 ఏళ్ల పాటు హైదరాబాద్‌తో చంద్రబాబు కు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకు స్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని ఆరోపించారు.తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు.కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు.

## నవంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డి.డి.ఓ. కార్యాలయాలు ప్రారంభించండి

వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని అన్నారు. ఇందుకోసం నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారుల (డి.డి.ఓ.) కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు. మధ్యాహ్నం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి, 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని పవన్ తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు, పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. నిధులు సమకూర్చడంలోను, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఉందన్నారు. ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి, పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు. నిధుల వినియోగం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని డిప్యూటీ సీఎం దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు.మా దైవాన్ని, ధర్మాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తుంటే గోవులను వధించేవారు మంచివారిగా గోరక్షకుడిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మేడ్చల్ జిల్లా పోచారం కాల్పుల ఘటన కేసులో పోలీసులు చెప్పిందంతా అబద్ధం అని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ప్రభుత్వమే పోలీసులపై ఒత్తిడి తెచ్చి తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. గోవధ చట్టాన్ని అమలు చేయడంలో పోలీసులు విఫలమైతే ఆ పని చేస్తున్న సోనూసింగ్ పై పోలీసులే అభాండాలు మోపడం దుర్మార్గమన్నారు. గతంలో యాగాలకు ముందు గోవులకు పూజ చేసిన కేసీఆర్ గోవధను మాత్రం అమలు చేయలేదని అందుకే కేసీఆర్ కు పాపం తగిలి ఫామ్ హౌస్ లో పడ్డారని అదే బాటలో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అంతకంటే హీనమైన గతి పడుతుందని హెచ్చరించారు. కాల్పుల్లో గాయపడిన సోనూసింగ్?ను ఇవాళ సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్, బీజేఎల్పీ ఉప నాయకుడు పాయల శంకర్, పార్టీ నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సోనూ సింగ్ వైద్యానికి అయ్యే ఖర్చును పార్టీ భరిస్తుందని, అతనికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.గోవులను రక్షించిన ప్రశాంత్ సింగ్‌పై కాల్పులు జరిపిన ఎంఐఎం నేత ఇబ్రహీంకు రివాల్వర్ ఎట్లా వచ్చిందని బండి సంజయ్ ప్రశ్నించారు. గోవధ చట్టాన్ని అమలు చేయడంలో పోలీసులు విఫలమైతే ఆ పని చేస్తున్న ప్రశాంత్ సింగ్ పై పోలీసులే అభాండాలు మోపడం దుర్మార్గమన్నారు. తక్షణమే డీజీపీ క్షమాపణ చెప్పడంతోపాటు ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గోవులను చట్టానికి విరుద్ధంగా కబేళాకు తరలిస్తున్నారు. గోవులను రక్షించే ధర్మ కార్యం కోసం నిరంతరం పాటుపడుతున్న సోనూసింగ్?పై ఎంఐఎం పార్టీ గూండాలు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. గతంలోనూ గోరక్షకులపై దాడులు జరిగాయని ప్రభుత్వం, పోలీసులు చేయాల్సిన పనిని చేతులెత్తేస్తే... ఆ పనిని నెరవేరుస్తున్న భజరంగ్ దళ్ కార్యకర్తలు చట్టానికి లోబడి గోమాతలను రక్షిస్తుంటే దాడులు చేసి చంపాలని చూస్తున్నారన్నారు.గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేస్తే ముస్లిం ఓట్లు పోతాయని కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతున్నాయని బండి ఆరోపించారు. ఆనాడు బీఆర్ఎస్ పాలనలో ఎంఐఎం గూండాలు గోవులను వధించారు. భారతీయులందరూ గోమాతను తల్లిగా, దైవంగా భావించే సంస్కృతి ఉంది. ఇస్లాంలో ఎక్కడైనా గోవులను వధించాలని ఉందా? ఇకనైనా గోవులను మాతగా భావించాలన్నారు. అలా కాకుండా గోవులను వధిస్తే కన్న తల్లిని వధించినట్లేనన్నారు. అయినా చేస్తామంటే మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు.

## మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం

జిల్లా మత్స్యకారుల ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన చేస్తున్నామని తెలిపారు. సముద్ర భద్రత, చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడామని రామ్మోహన్ నాయుడు లేఖలో వివరించారు.బంగ్లాదేశ్ కోస్టు గార్డుల చెరలో విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు చిక్కుకున్నారు. పూసపాటిరేగ మండలం తిప్పలవలస, భోగాపురం మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామాలకు చెందిన వీరు బ్రతుకుదెరువు కోసం వైజాగ్ కు వలస వెళ్లారు. సముద్రంలో చేపల వేట కొనసాగిస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 13న విశాఖ చేపలరేవు నుంచి మరబోటు పై సముద్రంలోకి వేటకు వెళ్లారు. ఈ నెల 14న అర్ధరాత్రి 2 గంటల సమయంలో వారు దారితప్పి బంగ్లాదేశ్ కోస్టు గార్డ్ పరిధిలోకి ప్రవేశించారు.బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి పొరపాటుగా వెళ్లిన 8 మంది ఏపీ జాలర్లను అక్కడి కోస్ట్ గార్డ్ సిబ్బంది అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.అయితే అనుకోకుండా బంగ్లా జలాల్లోకి వెళ్లి, అక్కడి ప్రభుత్వం అదుపులో ఉన్నవారిని క్షేమంగా వెనక్కి తీసుకువస్తామని కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ విషయంపై కొద్దిసేపటి క్రితమే విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తో మాట్లాడినట్టు తెలిపారు. అలాగే బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, వారందరినీ క్షేమంగా తీసుకువస్తానని రామ్మోహన్ నాయుడు వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.అయితే వీరంతా విజయనగరం జిల్లా భోగాపురం మండలం కొండ్రాజుపాలెంకు చెందిన మత్స్యకారులు. మరుపల్లి చిన్న అప్పన్న, రమేష్, అప్పలకొండ, ప్రవీణ్, చిన్న అప్పన్న, రాము.. అలాగే పూసపాటి మండలం తిప్పలవలసకు చెందిన రమణ, రాములు ఈనెల 13న సముద్రంలో వేటకు వెళ్లగా... దారితప్పి 14న అర్ధరాత్రి 2 గంటలకు బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి ప్రవేశించారు. వీరిని బంగ్లా కోస్ట్ గార్డ్స్ అదుపులోకి తీసుకున్నారు. వీరి కుటుంబ సభ్యులను నేడు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కలిసి, ధైర్యం చెప్పారు.

# ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ : దద్దాల నారాయణ

**కనిగిరి ప్రజలకి చేరువ**

కనిగిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఈనెల 28న అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టనున్న ర్యాలీ కి సంబంధించిన వైయస్ఆర్ సీపీ ప్రజా ఉద్యమం" పోస్టర్ ను నియోజకవర్గ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా వైయస్సార్సీపీ పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు అప్పజెబుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, మాజీ సీఎం వైయస్ జగన్ నిర్మించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలనే డిమాండ్ పై ప్రజల్లోనూ చైతన్యం తీసుకురావాలని కోటి సంతకాలు సేకరణకు వైయస్సార్సీపీ సంకల్పించిందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా భవిష్యత్తు తరాలు ఏవిధంగా నష్టపోతున్నాయో ప్రజలకు తెలియజేయాలని పార్టీ శ్రేణులను కోరారు. కనిగిరి నియోజకవర్గం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది అన్నారు. అన్ని గ్రామాల్లో త్వరితగతిన కోటి సంతకాల సేకరణ పూర్తి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. అదేవిధంగా ఈనెల 28న కనిగిరిలో జరిగే 'ప్రజా ఉద్యమం ర్యాలీ,లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్



అబ్దుల్ గఫార్, జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఓకే రెడ్డి, కటికల వెంకటరత్నం గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి,డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి,తమ్మనేని సుజాత,అయిమల్ల నాగమణి,యర్రబెల్లి దేవరాజు,పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి,బత్తుల మాలి,దరిశి ఫణి కుమార్, పలుకూరి భాస్కర్,మూలే మాల కొండారెడ్డి, ఇండ్ల భాను, రాచూటీ సుస్మిత, షేక్ షకీలా, మద్దిశెట్టి భారతి, లక్ష్మి, మీనిగ రాధ,దేవర వెంకటేశ్వర్లు,బాపట్ల కొండలరావు, సూరసాని చంద్రశేఖర్ రెడ్డి,భూమిరెడ్డి కొండారెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి,యర్రబెల్లి సౌరి, పైడాల మోహన్ రెడ్డి,గుదే రమణయ్య చౌదరి, గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, సైకం ఏడుకొండలు రెడ్డి, షేక్ ఖాదర్ జిలాని,గంగవరపు జైపాల్ ,పోతిరెడ్డి రమణారెడ్డి,యహెూశు వ, తిండి రాజా తదితరులు పాల్గొన్నారు.

# భైరవకోనను సందర్శించిన ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి

**వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు భక్తులు భైరవకోనకు వెళ్లవద్దు : ఆర్డీవో కేశవ్ వర్ధన్ రెడ్డి**

**చంద్రశేఖరపురం : (ప్రజలకి చేరువ)**





ప్రముఖ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రమైన భైరవకోనలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాటర్ ఫాల్స్( జలపాతం) ఉధృతంగా ప్రవహిస్తుందని దీంతో భైరవకోనకు వెళ్లే దారిలో కల్వర్టు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని కావున భైరవకోన వచ్చే భక్తులు పర్యాటకులు భారీ వర్షాలు తగ్గేవరకు భైరవకోనకు రావద్దని ఆర్డిఓ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కేశవర్ధన్ రెడ్డి సూచించారు బంగాళాఖాతంలోని అల్పపీడనం కారణంగా గత మూడు రోజుల నుంచి కురుస్తున్న నేపథ్యంలో డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో ఉన్న తహసిల్దారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించి ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ కేశవదన్ రెడ్డి అధికారులకు జారీ చేయడం జరిగింది. లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలను సురక్షతంగా ఉండే ప్రాంతాలకు తరలించే విధంగా చూడాలని ఆయన అధికారులను ఆదేశాలు ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు వర్షపాతం నమోదు వివరాలను తెలియజేయాలని ఆయన సూచించారు.

# పంటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి : ఇంచార్జి ధనలక్ష్మి

**మద్రిపూడి : (ప్రజలకి చేరువ)**

మండలంలోని దర్మవరం, సన్నమూరు గ్రామాల్లో ఉద్యాన పంటలు అయిన మిరప, బొప్పాయి, మరియు కూరగాయల ను పరిశీలించడం జరిగింది.

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల లో పొలంలోని నీలువ నీటిని ఎప్పటికప్పుడు పొలంలో నుంచి బయటికి పంపించే ఏర్పాట్లు చేయవలెను. ఉరకెత్తిన మిరప పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటరు నీటికీ 10 గ్రాముల యూరియా మరియు 10 గ్రాముల పంచదార కలిపిన ద్రావణన్ని వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి. మొక్కలు వడ బడి



తలలు వాల్చినట్లయితే లీటరు నీటికీ 5 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ కలిపిన ద్రావణం పిచికారి చేయాలి. ఇనుపదాతు లోపంతో మొక్కలు పాలిపోయినట్లు కనబడితే 10 లీటర్ల నీటికీ 50 గ్రాముల అన్నబెది తో పాటు ఒక నిమ్మ చెక్క రసం కలిపి పిచికారి చేయాలి. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదల్లో చుట్టూ మట్టిని ఎగాదోయాలి అని తెలియజేయడం జరిగినది. అలాగే బొప్పాయి లో అధిక వర్షాల వలన మొక్కలు పసుపు రంగులోకి మారడం మరియు కాండం కుళ్ళి వంటి లక్షణాలు ఉన్నట్లు అయితే రెడోమిల్ 2 గ్రాములు లీటరు నీటికీ లేదా ఎలైట్ 2 గ్రాములు లీటరు నీటికీ కలిపి మొక్క మొదల్లో పోయాలి. అలాగే కూరగాయలు పంటల్లో అధిక వర్షాల ప్రభావం వలన మొలక శాతం తగ్గడం, విత్తనం కుళ్ళి పోవడం, వేర్లు కుళ్ళి పోవడం, నీటిలో మునిగిన ఆకులు, మొక్కలు కుళ్ళి పోవడం, కలుపు బెడద ఎక్కువ అవడం జరుగుతుంది. కూరగాయల్లో యాజమాన్యం పద్ధతులు కూరగాయల్లో పొలంలో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపాలి. బోదేల పై లేదా బెడ్లపై నాటుకోవాలి. వర్షాలు ఆగిన వెంటనే19:19:19 లేదా 13:0:45 లేదా యూరియా వంటి పోషకాల ను పంట పై పిచికారి చేయాలి. అని ఉద్యాన అధికారిని ఇంచార్జి ధనలక్ష్మి తెలియజేశారు.

# వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు భక్తులు భైరవకోన కు వెళ్లవద్దు

**- పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్**

**పామూరు : (ప్రజలకి చేరువ)**



ప్రముఖ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రమైన భైరవకోనలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాటర్ ఫాల్స్( జలపాతం) ఉదృతంగా ప్రవహిస్తుందని దీంతో భైరవకోనకు వెళ్లే దారిలో కల్వర్టు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని కావున భైరవకోన వచ్చే భక్తులు పర్యాటకులు భారీ వర్షాలు తగ్గేవరకు భైరవకోనకు రావద్దని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్ సూచించారు బంగాళాఖాతంలోని అల్పపీడనం కారణంగా గత రెండు రోజుల నుంచి పామూరు సర్కిల్ పరిధిలోని వెలిగండ్ల సిఎస్పురం పామూరు మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని కావున సర్కిల్లో పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు అదేవిధంగా వాగులు వంకలు పొంగి ప్రవించే ప్రమాదం ఉందని కావున ప్రజలు చిన్నపిల్లలు విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని సీఐ కోరారు అదేవిధంగా వాగులు వంకలు ఉదృతంగా ప్రవహించే ప్రమాదం ఉందని సిఐ ఎం భీమా నాయక్ అన్నారు కావున ప్రజలు భారీ వర్షాలు తగ్గేవరకు జాగ్రత్తగా ఉండాలన్నారు.

# సజ్జ పంటను పరిశీలించిన వ్యవసాయ సహాయ సంచాలకులు జైలాద్దీన్








**కనిగిరి : ప్రజలకు చేరువ**

అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలో దాదాపుగా 3 వేల ఎకరాలు రైతులు సజ్జ పంటను వెయ్యగా అందులో 2,500 ఎకరాలలో సజ్జపంట తీవ్రంగా నష్టం వాటిల్లడం జరిగింది. ఆరుగాలాలు కష్టపడి పండించిన పంట అకాల వర్షం రైతన్నలను దెబ్బతీసింది. సజ్జ పంట కోసి పెట్టుకున్న తర్వాత తడిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వ్యవసాయ సంచాలకులు జైలుద్దీన్ మండలంలోని గుడిపాటి పల్లి, వెదలచెరువు, మోటుపల్లి, ఇమ్మడి చెరువు గ్రామాలలో సజ్జ రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. దెబ్బతిన్న సజ్జ పంటను పరిశీలించారు.

**సజ్జ పంటపై వ్యవసాయ సహాయ సంచాలకులు జైలాద్దీన్ వివరణ**

నియోజకవర్గ పరిధిలో సజ్జ పంట 3 వేల ఎకరాలు రైతులు సజ్జ పంటను సాగు చేశారని అందులో 2,500 ఎకరాలు పంట నష్టం వాటిల్లిందని అంచిన వేయడం జరిగిందని నివేదికను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన అన్నారు. అంతేకాకుండా అకాల వర్షాలు కారణంగా పంట పొలాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని గట్లు తెంచి నీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. నియోజకవర్గ పరిధిలో మిగతా పంటలకు పెద్దగా నష్టం వాటిల్లలేదని ఆయన తెలియజేశారు

# లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఘాట్ రోడ్డుకు 4 కోట్లు మంజూరు



**మద్రిపూడి : ప్రజలకి చేరువ**

మండలం లోని మద్రిపూడి ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండపై కొలువైన శ్రీ వృధాలగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఘాట్ రోడ్డుకి నిర్మాణానికి 4కోట్లు రూపాయల లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి మంజూరు చేయించడం జరిగింది. నియోజకవర్గం అభివృద్ధిలో తనదైన శైలిలో ముద్ర వేయబోతున్న మంత్రి డోల. పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి పరుస్తున్నందుకు మంత్రికి డోల బాల వీరాంజనేయ స్వామికి మండల ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కనిగిరి భూ సమస్యపై కలెక్టర్ కు ఫిర్యాదుచేసిన మక్కెన పెద్దన్న

- జిల్లాకు చేరిన కనిగిరి ఆన్ లైన్ భూ బాగోతం
- తమ భూమిని వేరే వాళ్ళు ఆన్ లైన్ చేసుకున్నారు
- కనిగిరి తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి జరుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్న బాధితులు
- జిల్లా కలెక్టర్ స్పందించి బాధితులకు న్యాయం చెయ్యాలన్న శేషయ్య

**కనిగిరి (ప్రజలకి చేరువ)**

కనిగిరి తహసీల్దార్ కార్యాలయంలోని కొందరి అధికారుల సహాయంతో తప్పుడు పద్ధతిలో తమ భూములు ఆన్లైన్ చేయించుకుని, మా భూములను మాకు దక్కకుండా కొందరు కాజేసేందుకు ప్రయత్నిస్తున్న వారిని , అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన వారిని అందుకు తోడ్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కనిగిరి మండలం చల్లగిరిగల గ్రామానికి చెందిన మక్కెన సుజాత భర్త పెద్దన్న జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వివరాలలోనికి వెళ్ళితే కనిగిరి రెవెన్యూ కార్యాలయం అక్రమాలకు అడ్డగా మారింది. పైసలిస్తే హక్కులేకున్నా అడ్డగోలుగా ఆన్లైన్ చేయడం ఒక అలవాటుగా మారింది. నష్టపోయిన బాధితులను పట్టించుకునే దిక్కే ఉండరు. ఉదాహరణకు మక్కెన సుజాత భర్త పెద్దన్నది కనిగిరి మండలం చల్లగిరిగల గ్రామం. వీరికి చదువు లేదు. రోజువారి కూలి వీరికి జీవనాధారం. పెద్దల ద్వారా సంక్రమించిన మరియు కొనుగోలు చేసిన ఆస్తి చల్లగిరిగల రెవెన్యూలో 14 ఎకరాల 80 సెంట్లు భూమి ఉంది. వీరికి ఖాతా నెంబర్ 429లో ఎ 5.98 సెంట్లు ఆన్లైన్ అయినది. ఇంకను సర్వే నెంబర్ 10లో 8.09 సెంట్లు ఆన్లైన్ కాలేదు. దానిని ఆన్ లైన్ చేయించుకోవడానికి కాళ్లరిగేలా తిరిగిన రెవిన్యూ అధికారులు పట్టించుకున్న నాదుడేలేడు. ఇటీవల కాలంలో ఆ గ్రామంలోని పచ్చవ వెంకటేశ్వర్లు తండ్రి వెంకటసుబ్బయ్య మరియు ఇతని కుమార్తె గుదే సునీత వీరు మక్కెన పెద్దన్న సుజాత భూమిని కాజేసేందుకు రెవెన్యూ వారి సహకారంతో అడ్డదారులు తొక్కుతున్నారనిబాధితులు తెలిపారు. జిల్లా అధికారులు లోతైన విచారణ జరిపి భూ సంబంధమైన అక్రమాలకు పాల్పడిన వారిపైన , అందుకు తోడ్పడిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు మక్కెన పెద్దన్న భార్య మక్కెన సుజాత కోరుతున్నారు.

**బాధితులకు న్యాయం చెయ్యాలి**

భూ బాధితులైన మక్కెన పెద్దన్న కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చెయ్యాలని జిల్లా మాజీ



సిపిఎం నాయకులు పీవి శేషయ్య జిల్లా అధికారులను కోరారు. కనిగిరి రెవిన్యూ డివిజన్ పరిధిలో రెవిన్యూ అధికారుల అండదండలతో భూమి అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని వాటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు

# డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు

**టంగుటూరు : ప్రజలకి చేరువ**



మండలంలోని వేస్ట్ కాలనీలో అంతర్గ రోడ్లు నీళ్ల ఉండడంతో ఇళ్లల్లోకి నీరు చేరి ఇబ్బందికరంగా మారుతుందని సిపిఐ నాయకులు డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. రోడ్డుపై ఉన్న నీళ్లను మోటార్ల సహాయంతో తొలగించి మట్టి దిబ్బలను జెసిపి కార్యంతో కూడా తొలగించాలని డిప్యూటీ తాసిల్దారుని కోరడం జరిగింది

## వలస కూలీలకు పునరాప్తాం కల్పించిన అధికారులు



**సంతనూతలపాడు : (ప్రజలకి చేరువ)** మండలం పరిధిలోని పి గుడిపాడు గ్రామ సచివాలయం పరిధిలోని ఎన్ఎస్పి కెనాల్ వద్ద నెల్లూరు నుంచి వచ్చిన వలస కూలీలకు వర్షాలు కారణంగా డి ఎల్ పి ఓ పద్మ కొన గాని వారి పాలెం ఎలిమెంటరీ స్కూలు నందు పునరావత్తం కల్పించి త్రాగునీరు భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది. సర్పంచ్ మల్లయ్య పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు ఉన్నారు.

## కే ఎస్ ఎస్ సభ్యులతో సమావేశం నిర్వహించిన పట్టణ అధ్యక్షులు ఫిరోజ్





**కనిగిరి ప్రజలకి చేరువ** పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు 13 వార్డ్ కేఎస్ఎస్ సభ్యులతో టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా కె ఎస్ ఎస్ సభ్యుల ద్వారా వార్డులోని సమస్యలను కేసెస్ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. అంతేకాకుండా వార్డులో ఎటువంటి సమస్యలు ఉన్న తెలియపరిస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని ఆయన కే ఎస్ ఎస్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, కే ఎస్ ఎస్ ఇంచార్జ్ షరీఫ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఐవీ నారాయణ, క్లస్టర్ ఇన్చార్జులు బల్ల బాల బాబు, షేక్ రెహమాన్ వార్డు అధ్యక్షులు గుడిపాటి ఖాదర్ సభ్యులు పాల్గొన్నారు

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైసిపి నాయకులు



**చంద్రశేఖరపురం :( ప్రజలకు చేరువ )** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం మండలంలోని డీజీ పేట గ్రామంలో నిర్వహించారు. డిజి పేట వైసిపి నాయకులు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వాడా లక్ష్మిరెడ్డి, షిప్ సొసైటీ మాజీ డైరెక్టర్ భత్తుల మాలకొండయ్య ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు పి పి పి విధానం అంటూ ప్రైవేటీకరణకు కొత్త భాష్యం చెబుతూ చంద్రబాబు ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చంద్రబాబు కుట్రలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెగలగడ్డ చినమాల కొండయ్య, మల్లె బోయిన నడిపి మాల కొండయ్య, గుమ్మా కొండమ్మ, చెవుల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల మంత్రి స్వామి ప్రత్యేక శ్రద్ధ

- తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థినికి ప్రత్యేక వైద్యం చేయించి ప్రాణాలు కాపాడిన మంత్రి
- సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి స్వామికి విద్యార్థిని, తల్లితండ్రుల కృతజ్ఞతలు



**నెల్లూరు : ప్రజలకి చేరువ** డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థినికి మంత్రి ప్రత్యేక చొరవతో వైద్యం చేయించి ప్రాణాలు కాపాడారు. వివరాల్లోకి వెళ్తే...నెల్లూరు జిల్లా రాపూరు ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో 6 వ తరగతి విద్యార్ధిని ఇటీవల తీవ్ర అస్వస్దతకు గురికాగా హాస్టల్ వార్డెన్, సిబ్బంది గూడూరులోని ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందించారు. విషయం తెలుసుకున్న మంత్రి స్వామి తిరుపతి జిల్లా కలెక్టర్ , డాక్టర్లతో మాట్లాడి విద్యార్ధినిని తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ లో చేర్పించి ప్రత్యేక వైద్యం చేయించారు. ప్రస్తుతం విద్యార్ధిని ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకుని ఆరోగ్యం నిలకడగా ఉంది. మరికొద్ది రోజుల్లో విద్యార్థినిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలిపారు. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి విద్యార్ధిని, ఆమె తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తాను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు తీవ్ర అనారోగ్యానికి గురైన 30 మందికి పైగా అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేక చొరవతో కార్పొరేట్ ఆస్పత్రులలో మంత్రి వైద్యం చేయించి వారి ప్రాణాలు కాపాడారు.

# రెగ్యులర్ తహసీల్దార్ లేక ప్రజలకు ఇక్కట్లు




**కనిగిరి : ప్రజలకు చేరువ** రెవిన్యూ డివిజన్ గా వున్న కనిగిరి పట్టణంలో రెగ్యులర్ తహసీల్దార్ లేక ప్రజలు సమస్యల వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కారణం కనిగిరి తహసీల్దార్ గా పనిచేయుచున్న రవిశంకర్ కొన్ని ప్రధాన సమస్యలపై ఇటీవల కాలంలో సెలవు పెట్టడం జరిగింది. తదుపరి వెంటనే సంబంధిత డిపార్టుమెంటు వెలిగండ్ల తహసీల్దార్ వాసుకి కనిగిరి ఇంచార్జి బాధ్యతలు అప్పగించడం జరిగింది. కానీ దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వ లేదన్న రీతిలో మొక్కుబడిగా తహసీల్దార్ ఉన్నాడే తప్ప కనీసం విద్యార్థులకు ఇన్కమ్ కాష్ సర్టిఫికెట్స్ కు సంబంధించి అటెస్టేషన్ చేయడానికి వీలు లేకపోవడం గమనార్హం. ప్రజలు భూసమస్యల విషయంలో తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణాలు చేయుచున్నారు. ప్రయోజనం శూన్యం. అసలు విషయానికి వస్తే నూతన తహసీల్దార్ రావడానికి కొంత సమయం పట్టినాకాని ప్రస్తుత తహసీల్దార్ కు యఫ్ ఎ సి బాధ్యతలు ఇవ్వవచ్చునని కనిగిరి ప్రాంత విభిన్న వర్గాల ప్రజల్లో సందేహాలు వచ్చుచున్నవి. రెవిన్యూ డివిజన్ అయినా కానీ ప్రజలు సమస్యల వలయంలో విల విల లాడుతున్నారు. ప్రస్తుతం వున్న తహసీల్దార్ కు యఫ్ ఎ సి భాధ్యతలు ఇవ్వడమా లేక నూతన తహసీల్దార్ ను కనిగిరి కార్యాలయానికి నియామకం జర పాలని ప్రజా సంఘం నాయకుడు కేశవరావు మరియ మండల ప్రజలు తమ ఆశా భావాన్ని వ్యక్తం చేయుచున్నారు. ఈ విషయమై వెలిగండ్ల తహసీల్దార్ ను వివరణ అడుగగా తనకు యఫ్ ఎ సి భాధ్యతలు ఇవ్వలేదన్నారు. నామ మాత్రంగా వున్నానని ప్రస్తుతం సైక్లోన్ ప్రభావం వలన జిల్లా అధికారులు బిజీగా వున్నారన్నారు. ఎ విషయానికైనా రెండు లేదా మూ డు రోజుల్లో తెలియజేయడం జరుగుతుందన్నారు.

# జర్నలిస్ట్ భూపతి పై జరిగిన దాడి పూర్తిగా అప్రజాస్వామికం.

- ఇది పూర్తిగా భావ ప్రకటనా స్వేచ్ఛ,పత్రికా స్వేచ్ఛను హరించే దుర్మార్గపు చర్య
- భూపతి పై దాడి, హత్యాయత్నానికి పాల్పడిన
- మంద పవన్ తో పాటు అసలు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపాలి
- ప్రజాసంఘాల నాయకుల డిమాండ్




**కనిగిరి : ప్రజలకు చేరువ** సిద్దిపేట లోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే వారిపై మరియు జర్నలిస్టులపై భౌతిక దాడులు అనే అంశంపై. వివిధ ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్,ఉద్యమకారుడు కందికట్ల నరసింహా,అంబేద్కర్ సంఘం జిల్లా కో ఆర్డినేటర్ సంజీవ్ ,దళిత సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రం,ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు పెద్దమాతరి బాబు ,టిడిపిస్ రాష్ట్ర అధ్యక్షులు బక్రీ చెప్యాల అశోక్ లు మాట్లాడుతూ జర్నలిస్ట్ భూపతిపై సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ మరియు అతని అనుచరులు చేసిన దాడి మరియు హత్యాప్రయత్నం పూర్తిగా భావ ప్రకటనా స్వేచ్ఛ,పత్రికా స్వేచ్ఛను మరియు ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడమే నని వారు మండిపడ్డారు. ప్రభాకర్ రెడ్డి అనే ఒక రైతు తన యొక్క భూమి సమస్య గురించి తనకు సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ద్వారా జరిగిన అన్యాయాన్ని డిబిసి ఛానల్ రిపోర్టర్ దేవులపల్లి భూపతిని సంప్రదించగా అతను భాదితుని వార్తను తన ఛానల్ లో ప్రసారం చేస్తే ఆ వార్త విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాల్సింది పోయి వార్తను ప్రసారం చేసిన జర్నలిస్ట్ భూపతిపై భౌతిక దాడులు చేయడం ఇది పూర్తిగా రైడి యిజాన్ని ప్రదర్శించి దాడి చేసి,హత్యాయత్నానికి పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుంది అని వారు వ్యాఖ్యానించారు ఈ దాడిని ఉద్దేశపూర్వకంగా జరిగినట్టుగా వారు అభిప్రాయపడ్డారు. రైతును మోసం చేసి మంద పవన్ తీసుకున్న డబ్బులను వెంటనే ఆ రైతుకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ భూపతికి మంద పవన్ మరియు అతని అనుచరుల నుండి ప్రాణాపాయం ఉన్నదని కాబట్టి భూపతిపై ఎలాంటి ఘటనలు జరిగినా మంద పవన్ మరియు పోలీసులే బాధ్యత వహించాలి. దాడి జరిగి నెల రోజులు అయినా కూడా మంద పవన్ పై టూ టౌన్ ,త్రీ టౌన్ పోలీసులు కేసులు నమోదు చేయకపోవడం పట్ల వారు అతనికి వత్తాసు పలుకుతున్నట్టుగా భావించాల్సి వస్తుందని వారు అభిప్రాయపడ్డారు. దళితుడైన జర్నలిస్టుపై ఉద్దేశపూర్వకంగా పలుమార్లు హత్యాయత్నంకు పాల్పడిన దోషులు దానికి సూత్రధారి అయిన మంద పవన్ పైన ఎస్సీ,ఎస్టీ కేసు,హత్యాయత్నం కేసులు నమోదు చేసి రిమాండ్ చేసి జైలుకు పంపాలి అని డిమాండ్ చేశారు. మరో రెండు రోజుల్లో ఈ సంఘటనకు బాధ్యులైన సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు డబ్బేట శ్రీనివాస్(తెలంగాణ దళిత పరిరక్షణ సమితి), సింగోజు మురళీకృష్ణ(జర్నలిస్టు,బిసి సంఘం నాయకుడు),సంజీవ్ (జర్నలిస్ట్), జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్(సమాచార హక్కు చట్టం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు),డబ్బేట ఆనంద్(బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు),రోమాల బాబూ (బహుజన వాది),భిక్షపతి(బిసి సంఘం నాయకుడు),మన్నె కుమార్(అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి),శివరాత్రి శ్రీనివాస్ (బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ జిల్లా కన్వీనర్), కెమ్మసారం అశోక్ (దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా అధ్యక్షుడు),లింగాల బాబు,రజనీకర్,బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 100 సంవత్సరాల ముగింపు సభను జయప్రదం చేయండి : సిపిఐ

**( ప్రజలకు చేరువ )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో భారత కమ్యూనిస్టు పార్టీ శతవసంతాల ముగింపు సభలు డిసెంబర్ 26న 2025 న ఖమ్మంలో నిర్వహించడం జరుగుతుంది. సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగబోతోంది. ఖమ్మంలో జరిగే ముగింపు సభలకు సమాయత్తం అయ్యేందుకు ఈరోజు సయ్యద్ మియాజాని భవన్ ( సిపిఐ పార్టీ ఆఫీస్) లో మండల పట్టణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ మండల, పట్టణ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ డిసెంబర్ 26న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయడానికి మన వంతు కృషి చేయాలని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టినప్పటి నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన ఉండి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి, భూస్వాముల నుండి భూమిని తీసుకొని పేద ప్రజలకు పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని అనేక కష్టనష్టాలకు లోనై తట్టుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో పేదలు ఉన్నంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉండి డిసెంబర్ 26 న శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటుంది అన్నారు.